# మౌలిక వసతులు కల్పించాం

## తెలంగాణలో అవినీతికి తావులేదు

### ఎన్నికల ప్రచారంలో సికింద్రాబాద్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, నవంబర్ 5: సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి కార్యకలాపాల అమలులో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించామని, కేవలం తొమ్మిదేండ్ల వ్యవధిలో అన్ని ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రార ంభించామని సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార పాదయాత్రలో భాగంగా ఆయన ఆదివారం సీతాఫలమండి డివిజన్ పరిధిలోని మహ్మద్‌గూడ, షాబాద్‌గూడ, శ్రీనివాస్‌నగర్ కాలనీ , అక్బర్ హోటల్, మాజిద్ ఏరియా తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ హేమతో కలిసి పర్యటించారు.ముందుగా చిలకలగుడలో బీఆర్ఎస్ పార్టీ పతాకావిష్కరణ కార్యక్రమంలో పద్మారావు గౌడ్ పాల్గొన్నారు. అన్ని బస్తీల ప్రజలు నీరాజనాలు పలుకుతూ స్వాగతం పలికారు. సీతాఫల్‌మండి ప్రాంతానికి అన్ని సదుపాయాలు కల్పించామని, తాము చేయని వాగ్దానాలను కూడా నేరవేర్చామని పద్మారావు గౌడ్ వివరించారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో కొత్తగా జూనియర్, డిగ్రీ కాలేజీలను నెలకొల్పామని, మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌ను నిర్మించామన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్ పథకాలతో పాటు పేదల వైద్యానికి ఉపకరించేలా సీఎంఆర్ఎఫ్ నిధులను రికార్డు సంఖ్యలో సికింద్రాబాద్‌లో లబ్ధిదారులకు కేటాయించామన్నారు. కేవలం 9 ఏండ్ల వ్యవధిలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, ఆయా పనులన్నీ పూర్తి చేసేందుకు మరో సారి అవకాశం కల్పించాలని పద్మారావు నియోజకవర్గ ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కార్య క్రమ ంలో నగర డిప్యూటీ మేయర్ శ్రీలతా రెడ్డి సీనియర్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


మహ్మద్‌గూడలో నిర్వహించిన ప్రచార పాదయాత్రలో భాగంగా ప్రజలకు అభివాదం చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, కార్పొరేటర్ సామల హేమ తదితరులు


డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌ను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు


ముస్లిం ఇంటికెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్


ఎన్నికల ప్రచారంలో భాగంగా బౌద్ధనగర్ డివిజన్‌లో నృత్యాలు చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, అభిమానులు.


చిలకలగూడలో నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్



అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేస్తామంటూ ముస్లింలు సంతకం చేస్తున్నారు.

## నేడు లాలాపేటలో పద్మారావుగౌడ్ ఎన్నికల ప్రచారం

సికింద్రాబాద్,నవంబర్ 5: డిప్యూటీ స్పీకర్,బీఆర్ ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి ఎన్నికల ప్రచార పాదయాత్ర నేడు సోమవారం తార్నాక డివిజన్ పరిధిలోని లాలాపేటలో నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ సీనియర్ నాయకుడు సుంకు రాంచందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.నాయకులు,కార్యకర్తలు, పజ్జన్న అభిమానులు పెద్ద ఎత్తున్న తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.లాలాపేట నుంచి ఉదయం 10 గంటలకు ప్రచార పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు.


సీతాఫల్‌మండిలోని మహమ్మద్‌కాలనీలో ప్రచారం చేస్తూ అభివృద్ధి పనులను వివరిస్తున్న పద్మారావు


సీతాఫల్ డివిజన్‌లో ఓటు అభ్యర్థిస్తున్న పద్మారావు


బీఆర్ఎస్‌కే ఓటు వేయాలంటూ ప్రచారం చేస్తున్న ముస్లిం మహిళలు

## సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా కృషి

మల్కాజిగిరి, అల్వాల్, నవంబర్ 5: సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా కృషి చేస్తామని వెంకటాపురం, అల్వాల్ డివిజన్‌ల కార్పొరేటర్లు సబితాకిశోర్ , శాంతిశ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్‌కిశోర్, మోసిన్, మధుసూదన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, హరినాథ్, సునీల్‌రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మేడిబావి ఆర్యసమాజ్‌లో ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరం


మేడిబావి ఆర్యసమాజ్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

సికింద్రాబాద్,నవంబర్ 5: సీతాఫల్‌మండి మేడిబావి ఆర్యసమాజ్‌లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం జరిగింది. ఉచిత ఆరోగ్య శిబిరం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించారు.ఈఅవకాశాన్ని సీతాఫల్‌మండి ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ డాక్టర్ వర్ధిని,ఆర్యసమాజ్ సభ్యులు ప్రమోద్ ,జయరాజ్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.